క్లుప్తంగా

జిల్లా ఉత్తమ ఆపరేటర్‌గా సైదులు



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఆపరేటర్‌గా అవార్డు అందుకుంటున్న సైదులు

అర్వపల్లి : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఖమ్మంపాటి సైదులు జిల్లా ఉత్తమ ఆపరేటర్‌గా ఎంపికయ్యారు. సూర్యాపేటలో కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సైదులును తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

బీఎల్‌ఓలకు జిల్లా ఉత్తమ అవార్డులు



ప్రశంసాపత్రాలను అందుకున్న బీఎల్‌ఓలు

తుంగతుర్తి : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి మండలంలోని ఐదుగురు అంగన్‌వాడీ టీచర్లు ఉత్తమ బీఎల్‌ఓలుగా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ చేతుల మీదుగా శనివారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ బీఎల్‌ఓలుగా శోభా, మంగమ్మ, అమృత, ఉమమహేశ్వరి, సీహెచ్ రజితలు ఎంపికయ్యారు. ఉత్తమ అవార్డు గ్రహీతను పలువురు అభినందించారు.

నిరుపేదలకే పథకాలు అందజేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మద్దిరాల : అర్హులైన నిరుపేదలకే పథకాలను అందజేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వద్దాణం కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అధికారులే అర్హులను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంగూరి రమేష్, వల్లపు అశోక్, వెలుగు రమేష్, కోడి వెంకటేశ్వర్లు, పెద్దూరి తులసి, జలగం ఉపేందర్, నితిన్‌రెడ్డి, రామమూర్తి, వెంకటేశ్వర్లు, లింగరాజు, విక్రమ్, లింగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విలీనసభ కరపత్రం ఆవిష్కరణ

భానుపురి : ఈ నెల 28న ఖమ్మంలో జరిగే పీడీఎస్‌యూ విలీన సభ కరపత్రాలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ విద్యార్థి నాయకులు మానస, పావని, సంధ్య, లావణ్య, శైలజ, స్వప్న, మహేష్, పవన్, వినయ్, నవీన్, లక్ష్మణ్, సాయిరాం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాలకు అంబేద్కర్ చిత్రపటాలు అందజేత

ఆత్మకూర్(ఎస్) : భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా తుమ్మల పెన్‌పహాడ్ జై భీమ్ కుటుంబ సభ్యులు మండలకేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు శనివారం బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను అందించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వ్యవసాయ అధికారి కార్యాలయం, ఆరోగ్య కేంద్రాల్లో చిత్రపటాలు అందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కుమ్మరి కరుణాకర్, బొల్లెద్దు వెంకన్న, గోనె నాగయ్య, గోనె సాగర్, బాదే భిక్షం, చెవుల నాగరాజు, సల్వాది రాజు, కుమ్మరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటాలు అందిస్తున్న సభ్యులు

మినీ స్టేడియంపై పట్టింపు కరువు

- తుంగతుర్తిలో 2015లో ప్రారంభం
- సమకూరని వసతులు, క్రీడా సామగ్రి
- మినీ స్టేడియాన్ని అందుబాటులోకి తేవాలని కోరుతున్న యువత


తుంగతుర్తిలోని మినీ స్టేడియం

తుంగతుర్తి : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలో మినీ స్టేడియాన్ని నిర్మించారు. అప్పటి ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు 2000 సంవత్సరంలో కేతిరెడ్డి రామచంద్రారెడ్డి నుంచి తొమ్మిది ఎకరాల భూమిని స్టేడియం నిర్మాణం కోసం సేకరించారు. ప్రభుత్వం 2014లో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో స్టేడియాల నిర్మాణం కోసం నిధులు కేటాయించగా.. తుంగతుర్తిలో స్టేడియం కోసం రూ.67లక్షల నిధులు విడుదలయ్యాయి. ఆ నిధులతో 2015లో స్టేడియం నిర్మాణ పనులు చేపట్టారు. స్టేడియం ఏర్పాటుతోపాటు చుట్టూ ప్రహరీ, మైదానం, సామగ్రి నిల్వల కోసం గదులను నిర్మించారు. అనంతరం అదే ఏడాది స్టేడియాన్ని ప్రారంభించారు. కానీ 10 ఏళ్లు గడుస్తున్నా నేటికీ స్టేడియానికి కావల్సిన క్రీడా సామగ్రి కేటాయించలేదు. అలాగే స్టేడియంలో మౌలిక వసతులను కల్పించలేదు. దీంతో క్రీడాకారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కొరవడిన భద్రత..

తుంగతుర్తిలోని మినీ స్టేడియానికి భద్రత కరువైంది. 10ఏళ్ల క్రితం ప్రారంభమైన స్టేడియానికి సెక్యూరిటీని నియమించలేదు. స్టేడియం ప్రాంగణం రాత్రివేళల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. వర్షాలకు డోర్లు, కిటికీలు తడిసి ధ్వంసమయ్యాయి. స్టేడియంలో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. స్టేడియం అందుబాటులోకి రాకపోవడంతో ఇటీవల సీఎం కప్ క్రీడలను తుంగతుర్తిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించారు. ఈ మినీ స్టేడియంలో రన్నింగ్, వాకింగ్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలకు కోర్టులను ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని క్రీడాకారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి స్టేడియాన్ని అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి



తుంగతుర్తిలో నిర్మించిన మినీ స్టేడియంలో క్రీడాసామగ్రి ఏర్పాటు చేయాలి. స్టేడియాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలి. అలాగే స్టేడియంలో నీటి వసతి, మూత్రశాలలు తదితర మౌలిక వసతులు కల్పించాలి.

– బుర్ర శ్రీనివాస్, అన్నారం

రాష్ట్ర పండుగగా గుర్తించాలి


మాట్లాడుతున్న రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట : దురాజ్‌పల్లి పెద్దగట్టు (గొల్ల గట్టు) లింగమంతుల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని, ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు జరిగే జాతరకు సీఎం రేవంత్‌రెడ్డి రావాలని శ్రీ కృష్ణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత రెండో అతిపెద్ద జాతరైన దురాజ్‌పల్లి పెద్దగట్టు (గొల్లగట్టు) జాతరకు తెలంగాణ ప్రభుత్వం రూ. 20కోట్లు కేటాయించాలని కోరారు. లక్షల మంది భక్తులు వచ్చే జాతరను విస్మరించవద్దని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిలు కూడా దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొడ్డెటి సైదులు యాదవ్, సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్, మర్యాద సైదులు, వజ్జే వీరయ్య, వీరబోయిన లింగయ్య, సుంకరబోయిన వెంకన్న, కంచుగట్ల శ్రీనివాస్, బడుగుల సైదులు, బోయిని సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు


బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : 2024–25 సంవత్సరానికి గాను ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించి నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఈ నెల 23, 24 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో సూర్యాపేట విద్యార్థులు పతకాలు సాధించారు. ఇందులో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ సూర్యాపేటకు చెందిన 45మంది విద్యార్థినులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్, చెస్, షాట్ పుట్, 100 మీ, 200 మీ, 400 మీ, 800 మీ, 1500 మీ. రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతి క్రీడా అంశంలోనూ బహుమతులతో పాటు ఉమ్మడి జిల్లా స్థాయి చాంపియన్ షిప్ అవార్డు గెలుచుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ విజేతలకు, ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు.

‘దిష్టిపూజ’ ప్రశాంతంగా జరుపుకోవాలి

- సూర్యాపేట డీఎస్పీ రవి


పెద్దగట్టును సందర్శించిన డీఎస్పీ, పోలీసులు

చివ్వెంల : శ్రీలింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర ఫిబ్రవరిలో జరుగుతున్న నేపథ్యంలో ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించే దిష్టిపూజ మహోత్సవంను యాదవులు ప్రశాంతంగా జరుపుకోవాలని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. శనివారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులోని పెద్దగట్టును సందర్శించి పరిసరాలను పరిశీలించారు. దిష్టిపూజకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజశేఖర్, వీరరాఘవులు, రఘువీర్ రెడ్డి, తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎస్ఐ మహేష్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసీ అందజేత

అర్వపల్లి : కోడూరుకు చెందిన గంట వెంకన్న కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా రూ. 2.50లక్షలు మంజూరైంది. ఎల్‌ఓసీ కాపీని బాధిత కుటుంబీకులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామ రవీందర్‌రెడ్డి, సంగు జానయ్య, మాజీ సర్పంచ్ గుయ్యాని బాబు, సంగు వెంకన్న పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుంది

- జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ

చివ్వెంల : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఫర్హీన్ కౌసర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, న్యాయవాదులు నాతి సవీందర్ కుమార్, వీవీరావు, జిలకర్ర చంద్రమౌళి, పిట్టల వెంకటేశ్వర్లు, కొంపల్లి లింగయ్య, రెగట్టి లింగయ్య, దోరపల్లి రమేష్, బాలరాజు, కాకి రాంరెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు, బొల్లెద్దు వెంకటరత్నం, అనంతుల సందీప్ కుమార్, దావుల వీరప్రసాద్, మీసాల శ్రీనివాస్, వీరబోయిన ఉపేందర్, గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలన అందరి బాధ్యత


జమ్మిగడ్డలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

సూర్యాపేట : క్షయవ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత అని గిరినగర్ వైద్యాధికారి శివప్రసాద్ అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని 20వ వార్డు జమ్మిగడ్డ అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిర్వహించిన క్షయ నిర్ధారణ చికిత్స శిబిరంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, సాయంత్రం జ్వరం రావడం వంటి సమస్యలు ఉన్న వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, సుష్మ, సువర్ణ, ఉమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం


తుంగతుర్తి : ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


పెన్‌పహాడ్ : ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


పెన్‌పహాడ్ : అనాజీపురంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

తుంగతుర్తి : ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ దయానందం అన్నారు. శనివారం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుకుమార్, డీటీ కంఠమయ్య, ఎంఈఓ బోయిని లింగయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తిరుమలగిరి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరిలో ర్యాలీ జరిపారు. గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి.హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, దామెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : జాతీయ ఓటరు దినోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. మహిళా సంఘాల సభ్యులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ కె.మారయ్య, ఎంఈఓ వాసం ప్రభాకర్, ఏఓ కృష్ణకాంత్, డిప్యూటీ తహసీల్దార్ షాహిన్‌బేగం, ఏపీఎం శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓటరు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ గోపికృష్ణ, ఎంఈఓ నకిరేకంటి రవి, ఆర్ఐ అజీజాభేగం, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : జాతీయ ఓటరు దినోత్సవాన్ని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 450మంది విద్యార్థులతో ఆదర్శ పాఠశాల నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ప్లకార్డులు, బ్యానర్లు, కరపత్రాలతో ర్యాలీ నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత, దానిని సద్వినియోగం చేసుకోవడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, ఉపాధ్యాయులు గురుచరణ్, గుర్రాల సోమయ్యగౌడ్, వీరారెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి వెన్నుదన్నుగా ఉండాలని తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్ అన్నారు. ప్రపంచ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల అధికారులు బీఎల్‌ఓలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ముక్కుడుదేవులపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాసీం ఎంపీఓ రాజేష్, ఆర్ఐ స్వప్న, ఏటీఎం మంజుల, యువజన సంఘం సభ్యులు భిక్షం, ఇరుగు యాదయ్య, గుండాల ఉపేందర్, మధుసూదన్, నరసింహ, నాగమల్లు, బండ ఉపేందర్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ర్యాలీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎంఈఓ రాములు నాయక్, ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అమీన్‌సింగ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు జాతీయ ఓటరు దినోత్సవంపై పోటీ పరీక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తండు వెంకటనారాయణ, ఏపీఎం మైసయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది, వీఓఏలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాల : జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్, తదితరులు


నూతనకల్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


తిరుమలగిరి : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


నాగారం : ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు


ఆత్మకూర్(ఎస్) : ర్యాలీలో పాల్గొన్న అధికారులు

ముగిసిన మహబూబా దర్గా ఉర్సు


పెన్‌పహాడ్ : దూపహాడ్ దర్గాలో పూజలు చేస్తున్న నిర్వాహకులు


అర్వపల్లి శివారులోని చిన్న దర్గాలో దీపాలు వెలిగిస్తున్న నిర్వాహకులు

పెన్‌పహాడ్ : దూపహాడ్ గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న మహబూబా ఉర్సు శనివారం ముగిసింది. చివరి రోజు కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముజావరి సయ్యద్ సైదాపాష ప్రార్థనలు నిర్వహించి దీపారధన చేసి ఉత్సవాలను ముగించారు.

ముగిసిన చిన్న దర్గా ఉర్సు

అర్వపల్లి : అర్వపల్లి శివారులోని హజ్రత్‌ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా సమీపంలోని సయ్యద్ జాన్‌పాక్ షహీద్‌ఖాజా మోహినుద్దీన్‌బాబా దర్గా (చిన్నదర్గా) ఉర్సు శనివారంతో ముగిసింది. ఉత్సవాల సందర్భంగా చివరిరోజున దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయం లోపల, వెలుపల దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో దర్గా ధర్మకర్త వెన్న శ్రీకాంత్‌రెడ్డి, నిఖిల్ రెడ్డి, మధుకర్‌రెడ్డి, దర్గా ముజావరి హబీబ్‌రెహమాన్, ఫజల్, ముజీబ్, జాని, నోమాన్, రబ్బాని, బషీర్, అంజద్, సంపత్, రమేష్ పాల్గొన్నారు.

మౌలాలి బాబా దర్గా ఉర్సు

అర్వపల్లి శివారులోని హజ్రత్‌ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా సమీపంలోని హజ్రత్ సయ్యద్ మౌలాలి బాబా 24వ సందల్ ఉర్సు శుక్రవారం అర్ధరాత్రి ప్రారంభమై శనివారం ముగిసింది. ఈ సందర్భంగా పెద్ద దర్గా నుంచి మౌలాలి బాబా దర్గా వరకు గంధం ఊరేగింపు జరిపి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం దీపారాధన చేసి ఉత్సవాలను ముగించారు. ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకుడు సయ్యద్ అంజద్‌హుస్సేన్, మొయిన్, ఖాజా, గోరె, అజీజ్, నవీన్, అజీజ్, మధు, శ్రీను, రమేష్, హబీబ్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలలో వసతులకు దాత సహకారం

పెన్‌పహాడ్ : దోసపహాడ్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వసతులకు గ్రామానికి చెందిన దొంగరి పద్మ జ్ఞాపకార్థం బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగరి అశోక్ శనివారం కుర్చీల కొనుగోలు కోసం రూ.6వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న, రాయికింది వెంకటేశ్వర్లు, విజయకుమారి, వెంకన్న, విప్లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన బంగారు సుధాకర్–రాధికల కుమారుడు బంగారు శివాజీ రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. ఇటీవల విడుదలైన టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్, జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు సాధించి టీపీబీఓ ఉద్యోగాన్ని సాధించాడు. అలాగే శుక్రవారం విడుదలైన ఏఈ ఫలితాల్లో ఇరిగేషన్ ఏఈగా సెలెక్ట్ అయ్యాడు.

నేడు పథకాల మంజూరు పత్రాలు పంపిణీ

పెన్‌పహాడ్ : నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆదివారం మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

నాగారం : లక్ష్మాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ కె.మారయ్య శనివారం ఒక ప్రకటలో తెలిపారు.

నూతనకల్ : సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించేందుకు బక్కహేమ్లా తండాను ఎంపిక చేసినట్లు తెలిపారు.

‘అంబేద్కర్‌ని అవమానించింది కాంగ్రెస్సే’

పెన్‌పహాడ్ : అంబేద్కర్‌ని అవమానించింది కాంగ్రెస్ పార్టీయే అని బీజేపీ దళిత మోర్చా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నెమ్మాది నరేష్ అన్నారు. సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని 75సార్లు మార్చుకుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి వెంకన్న, గుడిపూరి శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, వినోద్, పరమేష్, బాలకృష్ణ, పాషా పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై విద్యార్థులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నరేష్

సూర్యాపేట : సీపీఆర్, గర్భాశయ క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వెన్నెల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నరేష్ అన్నారు. సీపీఆర్, గర్భాశయ క్యాన్సర్‌పై శనివారం వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో బాలెంల సమీపంలోని తెలంగాణ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీపీఆర్‌పై అవగాహన ఉంటే గుండెపోటు వచ్చిన వ్యక్తులని కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీల, వైస్ ప్రిన్సిపాల్ నిచిత స్వాతి, వెన్నెల ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్లు, బయ్య, దయాకర్, బయ్య నారాయణ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : గాజులమల్కాపురం గ్రామానికి చెందిన డీసీసీ ఉపాధ్యక్షుడు మామిడి వెంకన్నగౌడ్ తండ్రి పీఏసీఎస్ డైరెక్టర్ మామిడి కృష్ణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు పరామర్శించారు. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతి

అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో ఉన్న 7 ఎకరాల ప్రభుత్వ భూమిలో జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను నిర్మించాలని కోరుతూ శనివారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డిలకు పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య వినతిపత్రాలు అందజేశారు. రెండు జాతీయ రహదారులపై ఉన్న ఈ ప్రాంతంలో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. కాసర్లపహాడ్ నుంచి వేల్పుచర్లకు, కొమ్మాలకు బీటీరోడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కిరణ్, శ్రీను, జానయ్య, సైదులు, ప్రశాంత్, అంజయ్య, రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.